విలేకరులమంటూ వసూళ్లు

- ముగ్గురి అరెస్ట్ • వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి

వేములవాడ, జూలై 5: విలేకరులమంటూ వసూళ్లు, అక్రమాలకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోనరావుపేట మండలానికి చెందిన మ్యాకల సిద్ధయ్యకు నిమ్మపల్లి గ్రామ శివారులో ఐదెకరాల వ్యవసాయ భూమి ఉన్నది. కాలువ ద్వారా వచ్చే నీటి ఆధారంగా పంటలు సాగు చేసి జీవనోపాధి పొందేవాడు. కాలువ పక్కన బండ్ల బాట ఉన్నందున పైన ఉన్న పొలాలకు రైతులు ఇదే దారి వినియోగించేవారు. దర్ర మల్లయ్య కాలువను కొంతభాగం మట్టితో కూడిపి వేసి కింది ఉన్న పొలానికి నీళ్లు రాకుండా చేశాడు. ఈ విషయాన్ని ఆసరా చేసుకున్న గ్రామానికి చెందిన డప్పుల కరుణాకర్, డప్పులు నరేశ్, మల్యాల ప్రసాద్ తాము రిపోర్టర్లుగా పని చేస్తున్నామని.. తమకు పలుకుబడి ఉందని .. సమస్యను పరిష్కరించేందుకు రూ.50 వేలు ఇవ్వాలని వారు సిద్ధయ్య బెదిరించారు. అతడి వద్ద నుంచి ఇప్పటికే రూ.15 వేలు అక్రమంగా వసూలు చేశారు. అయితే సమస్యను పరిష్కరించకపోగా, మిగతా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడడంతో సిద్ధయ్య ఫిర్యాదు మేర కు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని ఏఎస్పీ తెలిపారు. ఈ ముగ్గురి బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం

బొప్పాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, జూలై 5: పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు భరోసానిచ్చారు. బొప్పాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా కార్యకర్త జులేఖ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, శుక్రవారం ఆమెను పరామర్శించారు. తక్షణ సాయంగా చీటి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి రూ.7వేలు అందించారు. ఇక్కడ పీఏసీఎస్ డైరెక్టర్ సతీశ్‌రెడ్డి, నేతలు ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహులు, చంద్రం ఉన్నారు.

జడ్పీ స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్

- బాధ్యతల స్వీకరించిన సందీప్‌కుమార్ ఝా

కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

కలెక్టరేట్, జూలై 5: జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పదవీకాలం ఇటీవల ముగిసింది. ఈ క్రమంలో జడ్పీ స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా సందీప్‌కుమార్ ఝా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గణాంక దర్శిని పుస్తకావిష్కరణ

కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ (జిల్లా గణాంక దర్శిని) పుస్తకాన్ని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రాన్ని ప్రగతి ప్రథంలో నడిపించడానికి గణాంకాలు ఆయువు పట్టు అని.. ఈ సమాచారం అందరికీ ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. గణాంక దర్శిని పుస్తకం ద్వారా గణాంకాల రూపకల్పన, డాటా ఆధారంగా పలు నిర్ణయాలు తీసుకోవడంలో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇక్కడ ముఖ్య ప్రణాళికాధికారి పూర్ణచంద్రరావు, చంద్రమౌళి, ఎన్ శ్యాంసుందర్, ఉప గణాంకాధికారులు, సీనియర్ సహాయకులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జేపీఎస్‌లు

జిల్లాలో రెగ్యులర్ అయిన పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్‌లు) శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను డీపీవో వీరబుచ్చయ్యతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేపీఎస్‌లను కలెక్టర్ అభినందించారు. రెగ్యులర్ అయిన లక్కిరెడ్డి సంపత్‌ను ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్‌కు, గడ్డం దిలీప్ కుమార్‌రెడ్డిని వేములవాడ మండలం రుద్రవరం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, జక్కని సుచితను కోనరావుపేట మండలం జైసేవాలాల్‌తండా, జీ లావణ్యను తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లె, తాళ్లపల్లి నీరజను పద్మనగర్, ఆవారు నరేందర్‌ను చందుర్తి మండలం మల్యాల, కొలుపుల రమను వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, దయాకర్ గోవర్ధనంను కోనరావుపేట మండలం గొల్లపల్లి, చిమ్మని సుస్మితను ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట, గాజుల భాగ్యలక్ష్మిని బోయినపల్లి మండలం కొత్తపేట, ప్రవీణ్ కుమార్‌ను ఇల్లంతకుం ట మండలం సిరికొండ, పురుషోత్తం గాజులను వీర్నపల్లి మండల కేంద్రానికి, బడుగు బాబును రుద్రంగి మండలం మానాల గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కిష్టంపేట పాఠశాలలోని రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

'కిష్టంపేట' స్కూల్‌ను తనిఖీ చేసిన డీఈవో

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై ఆగ్రహం

చందుర్తి, జూలై 5: కిష్టంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మాజీ జడ్పీటీసీ నాగంకుమార్ ఫిర్యాదు మేరకు డీఈవో రమేశ్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ఆలస్యంగా రావడం, పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పేవాళ్లే ఇలా చేయడమేంటని ప్రశ్నించారు. పాఠశాలలో ఉన్న ఇద్దరు విద్యార్థులను సమీపంలో గల జోగాపూర్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు. ఆసిరెడ్డిపల్లిలోని ప్రైమరీకి ఇద్దరు టీచర్లు, రుద్రంగి మండలంలోని మానాలకు ఇద్దరు, రుద్రంగిలోని జడ్పీహెచ్ఎస్‌కు ఒకరిని డిప్యుటేషన్‌పై పంపిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా హెచ్ఎంను ఉన్నతాధికారుల అనుమతితో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి అప్‌గ్రేడ్ అయిన పాఠశాలకు డిప్యుటేషన్ పంపిస్తామని తెలిపారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తర్వాత జోగాపూర్ పాఠశాలను సందర్శించారు. అక్కడ మధ్యాహ్న భోజన వసతులను పర్యవేక్షించారు. ఇక్కడ ఎంఈవో కారి శ్రీనివాస్ దీక్షితులు, వినయ్‌కుమార్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

వేములవాడ రూరల్, జూలై 5: మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, పాఠశాల తనిఖీల్లో భాగంగా రిజిస్టర్‌తోపాటు ప్రగతి నివేదికలు, రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

వంట గ్యాస్ తనిఖీ పేరిట వసూళ్లు

- ఇండియన్ గ్యాస్ ఆఫీస్ ఎదుట వినియోగదాల ఆందోళన

ముస్తాబాద్‌లో గ్యాస్ ఆఫీస్ ఎదుట ఆందోళన చేస్తున్న వినియోగదారులు

ముస్తాబాద్, జూలై 5: సిలిండర్, పైపు, రెగ్యులేటర్ తనిఖీల పేరిట నగదు వసూలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని సరోజ ఇండియన్ వంట గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ఎదుట పోతుగల్ గ్రామ వినియోగదారులు ఆందోళన చేశారు. ఇంట్లోని గ్యాస్ కనెక్షన్ భద్రత కోసం తనిఖీల పేరిట రూ.240 వసూళ్లు చేయడంపై స్థానిక యువకులు నిలదీశారు. జనం పెద్దఎత్తున తరలిరావడంతో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి వినియోగదారులకు నచ్చజెప్పారు. ఈ విషయమై జిల్లా సివిల్‌సప్లయ్ అధికారులు వివరాలు సేకరించారు. గ్యాస్ ఆఫీస్ నిర్వాహకులు వినియోగదారులకు నగదు తిరిగి ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

స్వామివారికి పూజలు

వేములవాడ టౌన్, జూలై 5: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శుక్రవారం వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ప్రాతఃకాల పూజల అనంతరం ప్రధాన అర్చకుడు నమిలకొండ ఉమేశ్ ఆధ్వర్యంలో స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఇక్కడ ఆలయ ప్రధాన అర్చకుడు ఈశ్వరగారి సురేశ్, అర్చకులు ఉన్నారు.

ఇద్దరికి గాయాలు

వేములవాడ రూరల్, జూలై 5: హన్మాజీపేట శివారులో స్కూల్ వ్యాన్, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హన్మాజీపేటకు చెందిన కొమ్ము రాజయ్య, లచ్చిరెడ్డి ఎన్గల్ నుంచి హన్మాజీపేట వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా.. హన్మాజీపేట నుంచి ఎన్గల్ వైపు వెళ్తున్న వ్యాన్ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిని 108లో వేములవాడలోని దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- బోయినపల్లి పోలీస్‌స్టేషన్ తనిఖీ

పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

బోయినపల్లి, జూలై 5: సమస్యల పరిష్కారం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం ఆయన బోయినపల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు. నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ, పెట్రోలింగ్‌ను పెంచాలన్నారు. డయల్ 100కి కాల్ రాగానే వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సిబ్బంది కృషి చేయాలని సూ చిం టచారు. సిబ్బంది, అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తేనే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్, సిబ్బంది ఉన్నారు.

మత్తుకు బానిసకావద్దు

- సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి

ముస్తాబాద్, జూలై 5: మత్తు పదార్థాలకు బానిసకావద్దని, ఉన్నతమైన జీవితాన్ని క్షణికావేశంతో అంధకారం చేసుకోవద్దని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి యువతకు సూచించారు. సిరిసిల్ల రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు, యువత పూర్తి సహకాన్ని అందించాలని కోరారు. కేసుల ఛేదనలో ప్రజలు సహకారం అందించాలన్నారు. మత్తుపదార్థాలకు అలవాటుపడితే వారితోపాటు కుటుంబ సభ్యుల జీవితాలు అంధకారంలో పడే అవకాశాలు ఉంటాయని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులులు, యువత సహకరించాలని పిలుపునిచ్చారు.

వట్టెంలలో మాజీ ఎంపీటీసీని సన్మానిస్తున్న నాయకులు

ప్రజాప్రతినిధులకు సన్మానం

వేములవాడ రూరల్, జూలై 5: వట్టెంల మాజీ ఎంపీటీసీ రంగు వెంకటేశ్‌గౌడ్‌ను గౌడ సంఘం నేతలు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా రంగు వెంకటేశ్ మాట్లాడుతూ, పదవీ విరమణ అనేది పదవికి తప్పా.. ప్రజా సేవకు కాదన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఇక్కడ గౌడ సంఘం నాయకులు ఉన్నారు. అలాగే వేములవాడ మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, మాజీ సర్పంచ్‌ను పలు కుల సంఘాల నాయకులు సన్మానించారు. అనుపురం గ్రామంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులతోపాటు పలువురు మ్యాకల రవి, వెంకటరమణను సత్కరించారు. ఇక్కడ మల్లేశం, రవి, నర్సయ్య ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

సిరిసిల్ల రూరల్, జూలై 5: నూతన చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం పేర్కొన్నారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో వంద రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. మహిళలకు సంబంధించిన చట్టాలతోపాటు లింగ సమానత్వం, ఆడపిల్లల రక్షణ చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, పని చేసే ప్రదేశంలో మహిళలకు వేధింపులును అరికట్టే చట్టం, మహిళా హెల్ప్‌లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, బేటీ బచావో, బేటీ పడావో పై వివరించారు. కార్యక్రమంలో డీ హబ్ కోఆర్డినేటర్ రోజా, సఖీ కేంద్ర అడ్మినిస్ట్రేటర్ పద్మ, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.

మహిళ అదృశ్యం

రుద్రంగి, జూలై 5: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహిళ తిరిగిరాలేదు. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బోదాసు లావణ్య(33) ఈ నెల 3న రాత్రి 9గంటలకు ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. బంధువులు, తెలిసిన చోట్ల వెతికినా లావణ్య ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో లావణ్య తండ్రి గొల్ల ఎర్ర నర్సయ్య ఠాణాలో ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు.

క్రీడల్లో రాణించాలి

కోనరావుపేట, జూలై5: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని నేత మిర్యాలకర్ బాలాజీ పిలుపునిచ్చారు. వెంకట్రావుపేటలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కాగా, నైట్‌రైడర్స్ జట్టుకు క్రీడా దుస్తులను అందజేశారు. యువతకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

ఎల్లమ్మ ఆలయంలో చోరీ

ఇల్లంతకుంట, జూలై 5: మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గౌడ సంఘం నాయకులు ఫిర్యాదు చేయగా, ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ శుక్రవారం ఆలయాన్ని పరిశీలించారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

వేములవాడ, జూలై5: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, టీజీపీఎస్సీ ముట్టడికి బీజేవైఎం నిరుద్యోగ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లాలో 23మంది నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీటీసీకి సన్మానం

కోనరావుపేట, జూలై 5: బావుసాయిపేట, గోవిందరావుపేటతండా ఎంపీటీసీ యాస్మిన్‌పాషాను శుక్రవారం గ్రామస్తులు సన్మానించారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాషా, నాయకులు శ్రీనివాస్, నందుగౌడ్, సత్తయ్యగౌడ్ ఉన్నారు.

ఆటో యూనియన్ కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట, జూలై 5: వెంకటాపూర్‌లో ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ షాకీర్, ఉపాధ్యక్షుడిగా పంతంగి దేవరాజు, ప్రధాన కార్యదర్శిగా జాగీర్ అజయ్, కార్యదర్శిగా వాగుమడి చిన్న రాజు, కోషాధికారిగా కొమ్ము రమేశ్, రైటర్‌గా కంకణాల ప్రశాంత్ ఎన్నికయ్యారు.

సార్.. మీరు వెళ్లొద్దు

- విద్యార్థుల రోదనలు
- కంటతడి పెట్టిన టీచర్

వీడ్కోలు కార్యక్రమంలో రోదిస్తున్న విద్యార్థులు

చిన్నారులను ఓదార్చుతున్న ఉపాధ్యాయుడు రాజు

ఎల్లారెడ్డిపేట, జూలై 5: బదిలీ అయిన ఉపాధ్యాయుడిని 'సార్ మీరు వెళ్లద్దు' అంటూ ఆ పిల్లలు రోదించిన తీరు ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది. అందుకు సంబంధించిన ఈ వీడియో మూడు రోజుల క్రితం వైరల్ కాగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్జీటీ ఉపాధ్యాయుడు పాముల రాజు 2010లో ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ప్రాథమిక పాఠశాలలో జాయిన్ అయ్యాడు. అప్పటి నుంచి అంటే పద్నాలుగేండ్లుగా అక్కడే పని చేస్తూ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల అభిమానాన్ని చూరగొన్నారు. ఇటీవల ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా ఈ నెల మూడో తేదీన వేములవాడ మండలం చీర్లవంచ ఎంపీపీఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ విషయం చిన్నారులను కలిచివేసింది. దీంతో అప్పటికప్పుడు ఉపాధ్యాయుడికి అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయగా.. విద్యార్థులంతా ఉపాధ్యాయుడిని చుట్టుముట్టి 'సార్ మీరు వెళ్లొద్దు' అంటూ రోదించారు. పిల్లలను ఓదారుస్తూ ఉపాధ్యాయుడు రాజు సైతం కంటతడి పెట్టడం భావోద్వేగానికి గురి చేసింది.

రాజన్న సన్నిధిలో ఏఎస్పీ

- కోడెమొక్కు చెల్లించి.. స్వామివారికి పూజలు

కోడెమొక్కు చెల్లించుకుంటున్న ఏఎస్పీ శేషాద్రినీరెడి

వేములవాడ టౌన్, జూలై5: శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఫ్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు ఏఎస్పీని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఏఎస్పీని ఆశీర్వదించగా, పర్యవేక్షకుడు తిరుపతిరావు స్వామివారి ప్రసాదం అందించారు. ఇక్కడ ఆలయ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, ఎస్ఐ ఆంజనేయులు, ఎడ్ల శివసాయి, తదితరులు ఉన్నారు.

గ్రామాలపై దృష్టిసారించండి

బోయినపల్లి, జూన్ 5: మండల ప్రత్యేకాధికారులు గ్రామాలపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియగా, గ్రామాలకు మండల, జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులను ప్రత్యేకాధికారులుగా ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో బుధవారం నుంచి ఎంపీటీసీల, జడ్పీటీసీల పదవీ కాలం ముగియడంతో బోయినపల్లికి జిల్లా ఫిషరిష్ అధికారి శివప్రసాద్ నియామకం కాగా, గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అధికారులు సిబ్బంది ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. మండల ప్రత్యేకాధికారి అన్ని గ్రామాల్లో పర్యటించి సమస్యలపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలకు ప్రత్యేకాధికారులు ఎప్పుడో ఒకసారి వచ్చివెళ్తుండడంతో తమ సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేకాధికారులు వారం వారం సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సంఘాలు-కార్యవర్గాలు

కోనరావుపేట, జూలై 5: నిజామాబాద్‌లోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో మండల క్లిక్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకటి అశోక్, ఉపాధ్యక్షుడిగా తొట్ల వినోద్, ప్రధాన కార్యదర్శిగా మ్యాదరి మోహన్, కోశాధికారిగా పొన్నం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ కార్యవర్గ సభ్యులు చిలగాని కిరణ్, మంచికట్ల రమేశ్, బంగారు ప్రసాద్, సత్యం, సదానందం, మదన్, రమేశ్ ఉన్నారు.

గంభీరావుపేట, జూలై 5: గంభీరావుపేట మనుమయ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిట్టపల్లి రాజుచారి, ఉపాధ్యక్షుడిగా చేపూరి అంజయ్యాచారి, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా బాల రాజు, కోశాధికారిగా శ్రీనివాసాచారి ఎన్నికయ్యారు. ఇక్కడ లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, సభ్యులు ఉన్నారు.

ముస్తాబాద్, జూలై 5: పోతుగల్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారెపు రాజానందం, ఉపాధ్యక్షుడిగా మండోజు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా కల్వోజు గంగాధర్, కోశాధికారి మెతుకు పెంటాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అరెస్టులు అక్రమమం

తెలంగాణ చౌక్, జూలై 5: నిరుద్యోగ మార్చ్‌లో భాగం గా టీజీపీఎస్సీ ముట్టడిలో పాల్గొనే నాయకులను అరెస్టు చేయడం అక్రమమని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి సబ్బిని హరీష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడారు. సామాన్య ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగుల బాధలను ప్రభుత్వానికి చెప్పుకొనే స్వేచ్ఛ లేకుండా ఇలా అర్ధరాత్రి అరెస్టులు చేయడం ఏంట ని ప్రశ్నించారు. నిరుద్యోగులకు సరైన న్యాయం జరిగేవరకు నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇక్కడ నేతలు కంచర్ల రవిగౌడ్, షేక్‌బాబా, సాయిదీపక్, రమణ, వెంకటరమణ, అరవింద్ ఉన్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

వేములవాడ, జూలై 5: పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మ్యాడారం హరికృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జూలై 24వరకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను తక్షణమే విడుదల చేయాలన్నారు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా బాధ్యులు హరిందర్‌రెడ్డి, వెంకటరమణ, సరోజ, శిరోమణి, సత్యనారాయణ, కూర శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

బైండోవర్ ఆషామాషీ కాదు

ఎల్లారెడ్డిపేట, జూలై 5: బైండోవర్ కేసులను అషామాషీగా తీసుకోవద్దని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం నారాయణపూర్‌కు చెందిన అనరాసి పోచవ్వ ఎక్సైజ్ నిబంధనలు ఉల్లంఘించడంతో జరిమానా చెల్లించిందని వెల్లడించారు. 2023 అక్టోబర్ 11న నాటుసారా తరలిస్తుండగా, పోచవ్వను పట్టుకుని ఏడాది కాలానికి లక్ష రూపాయల పూచీకత్తుతో ఎక్సైజ్ అధికారులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. కానీ ఆమె ధోరణి మార్చుకోకుండా ఈ ఏడాది మార్చి 30న అదే తీరున వ్యవహరించడంతో రూ.50వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసిన, విక్రయించినట్టు తెలిస్తే వెంటనే నంబర్‌కు (87126 58830) కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

ఇల్లంతకుంట, జూలై 5: స్టేజీ ఆత్మీయ కళాకారుల సమ్మేళనాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ దాజరి అంజయ్య మాట్లాడుతూ, జిల్లా రంగస్థల కళాకారుల ఆత్మీయ సమ్మేళనంలో పోరాటయోధులు, ఉద్యమ నేతలను స్మరించుకున్నట్టు చెప్పారు. ఇక్కడ గౌరవాధ్యక్షుడు సుదగోని రాజమల్లుగౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి ఏరెడ్డి వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శులు శ్రీరాముల శ్రీనివాస్, చెలుకల రాజిరెడ్డి, మండలాధ్యక్షుడు రాజేల్లయ్య, ఉపాధ్యక్షులు ము